19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 06 ఏప్రిల్ 2025
పేజీలు : 8

అణగారిన వర్గాల

# అభ్యుదయానికి కృషి చేసిన మహనీయుడు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 5 :** అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషి చేసిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్‌రామ్ అని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త, సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన గొప్ప నాయకుడు, భారత మాజీ ఉపప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డా. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక



అసమానతలకు ఎదురు నిలుస్తూ, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్య, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో

2లో

# డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం

◆ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 5 :** సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంచినీళ్ల భావి చౌ రాస్తా సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో ప్రభత్వ విప్ అల్లూరి లక్ష్మణ్ కుమార్ అడిషనల్ కలెక్టర్ లత , అధికారులు , పుర ప్రముఖులు దళిత నాయకులు ఆయన విగ్రహం నకు పూల మలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన అందించిన మహనీయుడని అన్నారు. 1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి గా,కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహిం చారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు. రక్షణ మంత్రిగా ఇండో-పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని, డా.బి.ఆర్.అంబేద్కర్ తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని ఆయన అన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ లత మాట్లాడుతూ ఆయన జీవితంలో అంటరాని తనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని తెలిపారు. చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, ఆర్డీవో మధుసూదన్, డిఎస్పి రఘు చందర్, మున్సిపల్ కమిషనర్ స్పందన, రెవెన్యూ అధికారులు , జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, నాయకులు పేట భాస్కర్ బంగారు దీపక్ బొల్లి శేఖర్ , బెజ్జంకి సతీష్ బొల్లె గంగారం మాజీ సర్పంచ్, మకిలి ఇస్రాయిల్, దారా రమేష్ బాబు, భువనగిరి నారాయణ, బోనగిరి దేవయ్య, జీవన్ , మేకల పవన్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

◆ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఏప్రిల్ 5 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమె లక్షంగా పని చేస్తుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం మండల అధికారులు,నాయకులతో కలిసి ఆయన శనివారం ఎండపల్లి మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, మండలం లో సుమారు 7700 రేషన్ కార్డులు ఉండగా 2297 మంది లబ్ధిదారులకు 144300 క్వింటాళ్ల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేదలకు సన్న బియ్యం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టామని,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వము కనీసం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని ఆరోపించారు. దరఖాస్తు చేసుకున్న పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసామని పేర్కొన్నారు. పేదలు ధనికులు తినే సన్న

2లో

సన్న బియ్యం ఇచ్చిన

# ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది

◆కాంగ్రెస్ సర్కార్‌తోనే గ్రామాల అభివృద్ధి
◆నాణ్యతలో రాజీ పడేది లేదు
◆పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కు తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కాల్వ శ్రీరాంపూర్ తో పాటు మడిపల్లి కాలనీ, పెగడపల్లి, గంగారం, తారుపల్లి, మీర్జంపేట, కిష్టంపేట, మొట్లపల్లి, చిన్నరాతుపల్లి, పెద్దరాతపల్లి, మరియు ఇదులాపూర్ గ్రామాల్లో ఈ.జీ.ఎస్, సి.ఆర్.ఆర్, ఎస్సీ సబ్ ప్లాన్, ఎస్.డి.ఎఫ్ నిధుల ద్వారా 1 కోటి 72 లక్షల ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, నూతన గ్రామపంచా యతీ భవనాలను ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు అలాగే అనంతరం సన్న బియ్యం పేదలకు అందించే కార్యక్రమాలను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ ప్రారంభించారు. పంపిణీ చేసిన సన్నబియ్యంతో వంటలు వండి లబ్ధిదారులతో కలిసి గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు భోజనం చేశారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ..ఏ

2లో

## ఆసుపత్రిలో పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** రామగిరి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు పబ్బతి రాధారెడ్డి తండ్రి అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ ఆస్పత్రిలో జరగా కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రామగిరి మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పబ్బతి రాధ రెడ్డి తండ్రి మల్లారెడ్డి అనారోగ్యంతో బాధ పడుతూ కరీంనగర్ లోని శ్రీ మయూఖ న్యూరో కేర్ ఆసుపత్రిలో పొందుతున్న మల్లరెడ్డి ని పరామర్శించి, వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్న రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంథని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, నాగేపల్లి మాజీ ఉప సర్పంచ్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## నేడు ధన్వాడకు మంత్రి రాక




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** మంథని నియోజక వర్గంలోని కాటారం మండలం ధన్వాడలో శ్రీ దత్తాత్రేయస్వామి దేవాలయం లో ఆదివారం జరిగే శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్స వానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు హాజరు కానున్నారు. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి తేది 06-4-2025 ఆదివారం రోజున ఉదయం గం. 11-25ని.లకు పునర్వసు నక్షత్రయుక్త మిధున అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవము " జరుపబడును. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహాశీస్సులు పొందగలరు అని నిర్వహణ పేర్కొన్నారు. కార్యక్రమ వివరములు ఇలా ఉన్నాయి.06-న ఆదివారం రోజున ఉదయం గం. 11-25 ని.లకు సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవము నిర్వహించబడును.మధ్యాహ్నం 1-00 గంట నుండి అన్నప్రసాద వితరణ జరపబడును.రాత్రి 7-00 గంటల నుండి రాత్రి 10-00 గంటల వరకు భజన కార్యక్రమం, సంగీత విభావరి నిర్వహణ జరుగును.ఇట్టి కార్యక్రమములలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసీతారామచంద్రస్వామి దత్తాత్రేయస్వామి, ఆంజనేయస్వామి వార్ల సంపూర్ణ అనుగ్రహానికి పాత్రులు కాగలరని కోరారు.

## అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషి చేసిన మహనీయుడు

**మొదటి పేజీ తరువాయి...**కీలకంగా సేవలందించిన జగ్జీవన్‌రామ్ గారు భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారు అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలని ఎస్పీ అన్నారు. ఆ మహనీయులను స్మరింస్తూ.. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డిఎస్పి సురేష్ , డీసీఆర్బీ, ఎస్బి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్, రఫీక్ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్,వేణు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది

**మొదటి పేజీ తరువాయి...** రాష్ట్రంలో ఏ ప్రభు త్వం అమలు చేయని విధంగా తెలం గాణ రాష్ట్రంలో పేద కుటుంబా లకు సన్న బియ్యం అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుం దన్నారు. లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ వల్ల ప్రభుత్వానికి 3000 కోట్ల భారం పడిన ప్రభుత్వమే భరించు కుంటూ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం బియ్యంతో పాటు తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు అందించేదని బిఆర్ఎస్ ప్రభుత్వం రాగానే 9 నిత్యవసర సరుకులు పంపిణీ ఆపివేశారని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే సన్న బియ్యంతో పాటు తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు అందివ్వడం జరుగుతుంది అన్నారు. గత పది సంవత్సరాల్లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా అందించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డు అందిస్తున్నామన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడిచే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దపల్లి నియోజకవర్గంలో ఎస్సారెస్పీ ఆయకట్టు చివరిదైన కాల్వ శ్రీరాంపూర్ మండలానికి సాగునీరు అందించి రైతుల పంటలు కాపాడామన్నారు. గింజ కటింగ్ లేకుండా మూడు పసలు రైతులకు కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం అందించడం జరిగింది అన్నారు. సన్న వడ్లు పండించే రైతులందరికీ బోనస్ ఇవ్వడంతో పాటు రెండు లక్షల రుణమాఫీ కూడా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా గతములో ఈ రాష్ట్రం 60 వేల కోట్ల అప్పు ఉంటే పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ 7.30 లక్షలు అప్పు చేసింది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రజల మీద ఎలాంటి భారం వేయకుండా అప్పు అలగే వడ్డీ కడుతున్నారని అన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు ఉన్న ప్రతి ఇంటికి ఎలాంటి కరెంటు బిల్లు రావడం లేదు అన్నారు. సబ్సిడీ గ్యాస్ తో పాటు మహిళలకు ఉచిత బస్సు ఇలా ఎన్నో గొప్ప కార్యక్రమాలు సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక తప్పుడు కూతలు కోస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అన్నారు. ఈ నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరయ్యాయని ఇండ్లు లేని వారందరికీ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని మండల కేంద్రంలో గతంలో కట్టిన 277 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి నిరుపేదలకు అందించడం జరుగుతుంది అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఉపాధి హామీ కూలీకి సంవత్సరానికి 12000 రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది అన్నారు. రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం కూడా ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అనంతరం సోన్నాయి టెంకం లక్ష్మయ్య స్మారక చలి వేంద్రంను మండల కేంద్రంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, తాసిల్దార్ జగదీశ్వర రావు, డిప్యూటీ తాసిల్దార్ శంకర్ ,ఎంపీడీవో పూర్ణచంద్రరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సబ్బని రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులా మనోహర్ రావు, ఎండి మునీర్, దేవందర్ రావు, కరుణాకర్ రెడ్డి, బంగారు రమేష్, అల్లం దేవందర్, మాదాసు సతీష్, రానవేనా శ్రీనివాస్, ఎండి సజ్జు, ఎండి కలీమ్, కొత్తూరు మండయ్య, మోహన్, సోన్నాయి టెంకం శివ, క్రాంతి, రావి సదందనం, సునీల్ రావు, సాయి,మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**బియ్యం తినాలని ప్రభుత్వం అన్ని సన్న బియ్యం అందిస్తుందన్నారు.పెద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని,అదే విధంగా రేషన్ డీలర్లు కూడా 5వేల రూపాయల గౌరవ వేతనం,బియ్యం సరఫరాలో తరుగు, హమాలీ ఖర్చులు వంటి కొన్ని సమస్య లను తమ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని,కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు అన్ని విధాల అండగా ఉంటుం దని తెలిపారు.ఎమ్మార్వో కే.రవికాంత్, అధికారులు ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలంధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండటి గోపిక,వైస్ చైర్మన్ తిరుపతి, నాయకులు పుదారి రమేష్,గెల్లు శ్రీనివాస్ యాదవ్, దేవి రవీందర్,అశోక్, సత్యనారాయణ రావు, బాలింగ్ గౌడ్,నర్సయ్య,అనిల్, రఘు, ప్రశాంత్,రేషన్ డీలర్స్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి

### -కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి, )ఏప్రిల్ 05 :** మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు, తో కలిసి పాల్గొన్నారు.బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు.చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి



సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు.కార్మిక శాఖ మంత్రిగా పని చేసే సమయంలో కనీస వేతనం చట్టం తీసుకొని వచ్చారని, ఆహార సంక్షోభ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకొని హరిత విప్లవం తీసుకుని వచ్చారని, రైల్వే శాఖ మంత్రిగా అత్యధిక కిలో మీటర్లు రైల్వే లైన్ వేసారని, 1971 లో ఇందిరా గాంధీ నాయకత్వంలో రక్షణ శాఖ మంత్రిగా బంగ్లాదేశ్ ఏర్పాటు లో కీలకపాత్ర పోషించారని అన్నారు.దళితుల అభ్యున్నతి కోసం చిన్నతనం నుంచే ఆయన కృషి చేశారని, అనేక ఒడిదుడుకులలో కూడా తట్టుకొని నిలబడి ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు.మహనీయుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను జిల్లా యంత్రాంగం కట్టుదిట్టంగా అమలు చేస్తుంద ని, పరిపాలనలో ఎదురయ్యే సమస్యలు పరిష్కరిస్తూ అర్హులందరికీ పథకాల ద్వారా లబ్ధి చేయడానికి ఇలాంటి వేదికల ద్వారా అందించే ఫీడ్ బ్యాక్ దోహద పడుతుందని కలెక్టర్ తెలిపారు.బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల జీవితాలు నుండి మన మంతా స్ఫూర్తి పొంది మంచి సమాజం రూపొందించే దిశలో ప్రయాణం సాగిం చాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడు తూ,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని, రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించారని, 30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రిగా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేం దుకు వ్యవసాయశాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించారని,అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్,టి.ఎన్.జి. ఓ. అధ్యక్షులు బోంకూరి శంకర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్,ఎస్సీ,బీసీ, ఎస్టీ సంఘ, వివిధ సంఘాలనాయకులు, ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు,అధి కారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# కృత, త్రేతాయుగ దైవాలకు కళ్యాణ ఏర్పాట్లు



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రస్థ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో చైత్ర మాస వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈనెల 6న ఆది వారం శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు. ధర్మపురి దేవస్థానంలో నిర్వహించే సీతారామ కళ్యాణానికి ఒక ప్రత్యేకత ఉంది. శ్రీరాముడు త్రేతా యుగానికి చెందిన వారు. నరసింహుడు కృత యుగానికి చెందిన వారు. కృత యుగ దైవానికీ, త్రేతాయుగ దైవానికీ అనగా నరసింహునికి, శ్రీరామ చంద్రునికి కలిపి ఒకే సమయాన ఒకే వేదికపై కళ్యాణాలు జరిపించడం ధర్మపురికి మాత్రమే ప్రత్యేకం. దుష్ట సంహారుడైన నరసింహుడు, ధర్మ స్వరూపుడైన రామచంద్రుడు ఇరువురి కళ్యాణాలు కమనీయంగా, రమణీ యంగా నిర్వహించేందుకు దేవస్థానం విస్తృత ఏర్పాట్లలో తల మునకలై ఉంది. 6న ఆది వారం అభిజిత్ లగ్న మధ్యాహ్నం 12 గంటలు శుభ ముహూర్తాన దేవస్థానంలోని శేషప్ప కళావేదికపై వైష్ణవ సంప్రదాయ రీతిలో కన్నుల పండువగా నిర్వహించనున్న ఇరువురు అవతార మూర్తుల ఏకకాల కల్యాణాల కోసం దేవస్థానం జక్కు రవీందర్ నేతృత్వంలోని ధర్మకర్తల మండలి,ఈఓ శ్రీనివాస్,ఉప ప్రధానా ర్చకులు నేరెళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబిశ్రీనివాసాచార్య, ఆస్థాన వేదపండితులు రమేశ్‌శర్మ, యాజ్ఞికులు అర్చకులు, సిబ్బంది, ప్రత్యేక ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు.

**సీతారామ కల్యాణానికి సర్వం సిద్ధం**

దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా, నవనారసింహ క్షేత్రాలలో నొటిగా, పవిత్ర గోదావరీ నదీ తీరాన వెలసి, పలు దేవాలయాల సముదా యంతో అపర వికుంఠ పురియై అలరారుతున్న, సనాతన సాంప్ర దాయాల సిరియైన గోదావరీ తీరస్థ ధర్మపురి క్షేత్రంలో స్మార్త సాంప్రదాయ రీతిలో శ్రీరామ నవమి సహిత కళ్యాణోత్సవ వేడుకలు వైభవోపేతంగా జరుగ డానికి సర్వం సిద్ధమైంది. ప్రధానంగా దక్షిణాభి ముఖియై విశేష ప్రాధాన్యను సంతరిం చుకున్న పరమ పావనియైన గోదావరి నదీ తీరాన వెలసిన క్షేత్రంలోని అతి ప్రాచీన రామాలయంలో శ్రీరామనవమి వేడుకలను ఏటా ఘనంగా క్రమంలో ఆలయ నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లను గావించారు. శ్రీరామనవమి పవిత్ర దిన సందర్భంగా, ఉదయాత్పూర్వం నుండే అభిషేక, నిత్యపూజ, రామజన్మోత్సవ ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం మద్యాహ్నం కర్కాటకలగ్న సముహూర్తం లో వేదవిదులైన పండితోత్తములచే సీతారాముల కళ్యాణాన్ని వేదోక్త సాంప్రదా యరీతిలో నిర్వహించేందుకు ఆలయ వంశపారంపర్య అర్చకులు తాడూరి బాలకృష్ణయ్య, బల రామశర్మ, బాల చంద్రశర్మ, మోహన్ శర్మ, వామన శర్మ, ప్రభుత్వ ధూప దీప నైవేద్య పథక అర్చకులు తాడూరి రఘునాథ శర్మలు సకల ఏర్పాట్లు గావించారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, త్రాగునీటి సౌకర్యాలు కల్పించే ఏర్పాట్లు చేశారు.

**శ్రీరామనవమి ఏర్పాట్లు**

సనాతన సాంప్రదాయాల సిరియైన గోదావరీ తీరస్థ ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ కాలనీలో నూతన నిర్మిత శ్రీరామాలయంలోశ్రీరామ నవమి ఉత్సవ వేడుకలు వైభవోపేతంగా జరుగనున్నాయి. శ్రీరామనవమి పవిత్ర దిన సందర్భంగా,ఉదయా త్పూర్వం నుండే అభిషేక,నిత్యపూజ, రామజన్మోత్సవ ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం మద్యాహ్నం కర్కాటక లగ్న సముహూర్తంలో వేదవిదులైన పండి తోత్తములచే సీతారాముల కళ్యాణాన్ని వేదోక్త సాంప్రదా యరీతిలో నిర్వహించేందుకు కమిటీ పర్యవేక్షణలో ఏర్పాట్లలో తల మునకలై ఉన్నారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు, త్రాగునీటి సౌకర్యాలు, కల్పించే దిశగా చర్యలు చేపట్టారు. మండలంలోని దొంతాపూర్ గ్రామం లోని శ్రీ కోదండ రామాలయంలో రామ నవమి ఉత్సవ సందర్భంగా విశేష ఏర్పాట్లను కమిటి సభ్యులు తదితరులు ఆలయ అర్చకులు దేవళ్ళ వంశజుల పర్యవేక్షణలో గావిస్తున్నారు. తిమ్మాపూర్ శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయం లో ధర్మపురి దేవస్థానంపక్షాన, సమీపస్థ గండి హన్మాండ్లు ఆలయంలో, శాలపల్లి శ్రీసీతా రామస్వామి ఆలయంలో, జైనా, దోనూరు, వెల్గొండ తదితర గ్రామా లలో గల రామాలయాల లోనూ రామ జన్మ, కళ్యాణోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

**నేడు సాయి జన్మదిన వేడుకలు**

ధర్మపురి క్షేత్రంలో పవిత్ర గోదావరీ నదీ తీరాన వెలసిన శ్రీసాయి శివ బాలాజీ మందిరంలో ఆదివారం సాయిబాబా జన్మదిన వేడుకలు వైభవంగా జరుగనున్నాయి. ఆలయ వ్యవస్థాపక నిర్మాత, చైర్మన్ ఒజ్జల ప్రవీణ్ కుమార్ శర్మ, ట్రస్టు అధ్యక్షులు గోలి రాంప్రసాద్ మార్గ దర్శకత్వంలో, అర్చకుల పర్య వేక్షణలో, స్థానిక వేద పండితుల ఆధ్వర్యంలో ఉదయాతూర్వం నుండి విధివిధాన సాంప్రదాయ రీతిలో పంచోపనిషత్ పురుషసూక్త యుక్త ప్రత్యేక పూజలు, జన్మదిన అర్చనలు, ప్రత్యేకించి కుల మత, వర్ణాలకు అతీతంగా దేవస్థానం పక్షాన మహా క్షీరాభిషేక కార్యక్రమా లను నిర్వహించ నున్నారు. ముఖ్యంగా 111 కలశాలతో పూర్ణా భిషేకం,111 రకాల భక్ష్య, భోజ్యములతో నివేదనాలు నిర్వహిం చడం జరు గుతుందని,భక్తజనులు స్వహస్తాలతో,సాయినాథున్ని క్షీరాభిషి క్తుడిని ఉదయం 6 నుండి 8గంటల వరకు చేసే మహదవకాశాన్ని విని యోగించుకుని, సాయి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 5 :** బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి సందర్భంగా శనివారం కోరుట్ల పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని చంద్వా గ్రామంలో జన్మించారని,భారతదేశ నాలుగవ ఉప ప్రధానిగా పని చేశార న్నారు. అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెషనల్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించి కీలకపాత్ర పోషించారన్నారు. దేశ హరిత విప్లవం విజయవంతంలో కీలకపాత్ర పోషించారు భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయ సూత్రాల ప్రాముఖ్యతపై అధిక ప్రాధాన్యత ఇచ్చిన కొద్ది మందిలో బాబు జగ్జీవన్ రామ్ ఒకరని వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 5 :** అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. శనివారం కోరుట్ల పట్టణ 13,15,19వ వార్డులలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధుల ద్వారా మంజూరైన నిధులతో పలు అభివృద్ధి పనులకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి సంక్షేమానికి నిదర్శనమని, కాంగ్రెస్ పార్టీ ప్రతి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీలు నెరవేరుస్తూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి లాగినా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమపైని ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధుల ద్వారా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధిగా ఏకగ్రీవం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 05 :** మెట్ పల్లి బార్ సోసియేషన్ మహిళా ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆకుల మానస ని రామ్ నగర్ కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానం చేశారు మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు అనంతరం ఆకుల మానస మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నిక కావడం సహకరించిన న్యాయవాదం కృతజ్ఞతలు అని తాను మహిళలకు కోర్టు తరపున న్యాయ సలహాలు సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బొడ్ల జల సామాన్ల సుమ, సాంగు మంజుల, కోరుకంటి రోజా, మార్గం లావణ్య, చిట్యాల లలిత, సంతోషిని, సామాన్ల వనిత, తడుక స్వరూప, మొరపు శాలిని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,ఏప్రిల్ 5 :** కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి పట్టణానికి చెందిన ఇరువురి కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు ఈరోజు పరామర్శించారు పట్టణానికి చెందిన వ్యాపారవేత్త గంగుల పండిత్ మాతృమూర్తి కాంగ్రెస్ నాయకుడు ఆనంద్ తండ్రిఇటీవల మరణించగా ఈరోజు మృతుల స్వగృహాలలో కుటుంబ సభ్యులను పరామర్శించారు కృష్ణారావు వెంట కాంగ్రెస్ నాయకులు షేక్ మొహమ్మద్ ఆడెపు రమణ తదితరులు ఉన్నారు.

## మెట్‌పల్లి పట్టణంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ





**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , ఏప్రిల్ 5 :** మెట్ పల్లి పట్టణం లోని జువ్వాడి భవన్‌లో మెట్ పల్లి పట్టణం మరియు మెట్ పల్లి మండలలాకు చెందిన సీఎం సహాయ నిధి చెక్కుల ను 27 మంది లబ్ది దారులకు గాను 8.71.000 రూపాయల విలువగల చెక్కులను అందజేసిన మన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అనంతరం జగ్జీవన్ రాయ్ జయంతి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్ లో జగ్జీవన్ రాయ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కోరుట్ల నియోజకవర్గ జువ్వాడి నర్సింగ్ రావు.అదే విధంగా మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములు ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.

# నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నాం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 5 :** విద్యుత్ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఆన్ లైన్ ఎల్సీ(లైన్ క్లియర్) యాప్‌ను ప్రవేశపెడుతున్నామని జగిత్యాల సర్కిల్ సూపెరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎల్సీలు తీసుకొని పనిచేసే సమయంలో చాలా మానవ తప్పిదాలు జరుగుతున్నాయని, ఒక ఫీడర్ బదులు మరో ఫీడర్ ఎంచుకోవడం, పంపిణీ వ్యవస్థను సరిగ్గా గుర్తుచేసుకోకపోవడం, సమాచార లోపం, తదితర కారణాల వలన విద్యుత్ ప్రమాదాలు ఉద్యోగులకు జరుగుతున్నాయన్నారు. వీటన్నింటిని నివారించడానికి ఆన్ లైన్ ఎల్సీ( లైన్ క్లియర్ ) యాప్ ను అందుబాటులోకి



తీసుకువచ్చామని చెప్పారు. ఈ యాప్ ద్వారా మానవ తప్పిదాలను పూర్తిగా నివారించవచ్చని స్పష్టం చేశారు. అనవసరమైన ఎల్సీలు తగ్గించవచ్చని చెప్పారు. ఎల్సీల సమయాలను గణనీయంగా తగ్గించవచ్చని, ఎల్సీలు తీసుకున్న సమాచారం పై అధికారులకు వెనువెంటనే తెలుస్తుందని వివరించారు. సంబంధిత ఏఈ అనుమతి లేకుండా తీసుకునే ఎల్సీలను నివారించవచ్చున్నారు. సిబ్బంది హెల్మెట్ పెట్టుకోవాలని, హ్యాండ్ గ్లౌజ్, ఎర్త్ రాడ్ వెయ్యాలని యాప్ అప్రమత్తం చేస్తుం దన్నారు. లైన్ మెన్ పని పూర్తి కాగానే ఆ పనికి సంబంధిచిన ఫోటో , సిబ్బంది వచ్చారా లేదా అని యాప్‌లో పొందు పరచి ఎల్సీ ని రిటర్న్ చేస్తారన్నారు. ఇలా సబ్ స్టేషన్ ఆపరేటర్ కు యాప్ ద్వారా ఆదేశాలు ఎల్సీని రిటర్న్ చేయాలని వెళ్తాయని,అప్పుడు సబ్ స్టేషన్ ఆపరేటర్ ఎల్సీ రిటర్న్ చేసే క్రమంలో ఎర్త్ రాడ్ తీసారా,ఎబి స్విచ్ ఓపెన్ చేసారా లేదా యాప్ అడుగు తుందని, ఇలా ఎల్సిపూర్తి అవుతుందని, రిటర్న్ చేసిన ఎల్సీ సమాచారం ఏ.ఈ వెళుందన్నారు. విద్యుత్ వినియోగ దారులకు మరింత ఉత్తమ సేవలు అందించడంలో భాగంగా భద్రత ప్రమాణాలను పెంచడానికి ఈ ఎల్సీ యాప్ రూపొందించామని, ఎల్సీ( లైన్ క్లియర్ ) యాప్ ద్వారా విద్యుత్ అంతరాయాల సమయాలు , మానవ తప్పిదాలను నివారించవచ్చని పేర్కొన్నారు .

# సన్న బియ్యం పంపిణీ చరిత్రలో లిఖించదక్క ఘట్టం

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఏప్రిల్ 5 :** రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పథకం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణిని కోరుట్ల పట్టణ 14వ 15వ వార్డులలో గల రేషన్ షాపులలో శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి



నర్సింగరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని, పేద మధ్యతరగతి వారు ధనవంతుల లాగానే సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం అందజేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క కొత్త రేషన్ కార్డు మంజూరు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుల్లో 20 లక్షల మంది కొత్త పేర్లను చేర్చడం జరిగిందని, రాష్ట్రంలో 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామన్నారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ అందజేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి వర్ధంతి

**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, ఏప్రిల్ 5 :** మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమిరెడ్డి రాములు రెండవ వర్ధంతి సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు శనివారం పట్టణంలోని కొమిరెడ్డి నివాస ప్రాంగణంలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఆయన తనయులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లతో కలిసి రాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్ల యాదవ్ మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల కీర్తి గౌరవాన్ని దశ దిశల చాటిన కొమిరెడ్డి రాములు ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి, విద్యార్థి దశ నుండే ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించారని, ఒక బీసీ బిడ్డగా బడుగు బలహీన వర్గాల నుండి ఈ ప్రాంతంలో బలమైన నాయకుడిగా ఎదిగారన్నారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిగా చట్టసభల గురించి సంపూర్ణ అవగాహన ఉన్న ఆయన, ఉమ్మడి రాష్ట్రంలో అనేక ప్రాంతాల నుండి తనను ఆశ్రయించిన



ఎంతోమందికి న్యాయం చేశారని, తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో అన్ని రంగాలలో వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన శాసనసభ్యులు కొనసాగిన కాలంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చే ఎన్నో పథకాలు అమలుపరిచి లబ్ధి చేకూర్చేలా కృషి చేశారన్నారు. సెంట్రల్ లైటింగ్ నిర్మాణం, పట్టణంలో ఫిల్టర్ బెడ్ నిర్మాణం, ఈ సేవ కేంద్రాలతో పాటు మెట్ పల్లి పట్టణ మున్సిపల్ భవన నిర్మాణం, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, గంగనాల ప్రాజెక్టు, బాదనకుర్తి వంతెన నిర్మాణం ఆయన హయాంలోనే జరిగాయన్నారు. నియోజకవర్గంలో సుమారు 1000 ఎకరాల భూ పంపిణీ చేశారని, వ్యవసాయానికి కరెంటు కొరత లేకుండా నియోజకవర్గంలో సబ్ స్టేషన్ల నిర్మాణం జరిపారని, ఇందిరమ్మ పథకం కింద గూడు లేని ఎందరికో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నీడ కల్పించారన్నారు. ఈ ప్రాంతంలో బాల్య వివాహాల సామాజిక నిర్మూలనలో కీలకపాత్ర పోషించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఎన్కౌంటర్ హత్యలకు ఎదురొడ్డి పోరాడి,ఎందరో అభాగ్యులకు బతుకుబాగ్యం కల్పించారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రైల్వే, కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి సింగరేణి, మరియు అనేక బ్యాంకులకు స్టాండింగ్ కౌన్సిల్ గా కొనసాగడంతో పాటు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అడిషనల్ సొలిసిటర్ జనరల్‌గా తన సేవలందించారని పేర్కొన్నారు. నిరక్షరాస్యతను నిర్మూలించి అక్షరాస్యతను పెంపొందించడంలో భాగంగా తండాలు, పల్లెలు, మొదలుకొని పట్టణాల వరకు బడులు ,స్కూళ్లు, కళాశాలలు నిర్మించారని బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్య బోధన అందించే లక్ష్యంతో బ్యాక్ గ్రౌండ్ ఇంగ్లీష్ బోధన ఏర్పాటు చేశారని, నేడు విద్యార్థులు తెలుగులో మాట్లాడినంత సరళంగా ఇంగ్లీషులో మాట్లాడడం ఆయన చేసిన కృషి ఫలితమేనని, ఆయన లేని లోటు ఎవరు పూడ్చలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ న్యాయవాదులు అబ్దుల్ హాఫీజ్, సురభి అశోక్, వేముల శ్రీనివాసరావు, ఎండి రైసుద్దీన్, పూదరి నర్సాగౌడ్, అల్లూరి మహేందర్ రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, వంగ వేణు,యామరాజయ్య, జియావుల్ హక్, కొమిరెడ్డి శేషు, శ్రీనివాస్, కాజా అజీమ్ ఎండి అక్బర్ ఖలీద్, పెంట ప్రణయ్, బర్ల వంశీ, జవిడి రాజారెడ్డి బోయిని హనుమాన్లు, పొన్నాల యల్లేష్, షేర్ భరత్, జంగస్వామి, శేఖర్, జయరాజ్, ప్రతాప్, నాగరాజు, పాపేష్, సార్ల అంజయ్య, కృష్ణమూర్తి కోమటి రాములు కంతి హరికుమార్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆబేత్కర్ జయంతి ఉత్సవ కమిటీ



**చురకలు విలేకరి ఎండపల్లి ఏప్రిల్05 :** ఎండపల్లి మండల అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ని శనివారం ఎన్నుకున్నారు. ఈ కమిటీని నూతన మండలం కావడంతో మొదటిసారిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవ కమిటీని నియామకం చేయడం జరిగింది ఏప్రిల్ 14 రోజున జరిగే ఉత్సవాలకి చైర్మన్ గా చుంచు మల్లేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా గాదం భాస్కర్, పడదాం వెంకటేష్ మంతెన లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శులుగా మంతెన సంజీవ్, గంధం రవి, సంయుక్త కార్యదర్శి బోయిని సతీష్, లింగంపల్లి లక్ష్మణ్, సీమల కనకయ్య మేకల అంజి ప్రచార కార్యదర్శి దూడ తిరుపతి బండ్ల గంగాధర్ మేకల అనీలు మంతెన సతీష్ కోశాధికారి రామగిరి మల్లేష్ రెడ్డి మల్ల తిరుపతి పడదాం నారాయణ కార్యవర్గ సభ్యులు దీకొండ నారాయణ దూడ రవి అరికిల్ల మహేందర్ దుర్గం కృష్ణ ఇప్పల రాజ్ కుమార్ ఆసాది తిరుపతి దేవి నరేష్ గజ్జల రాజు ఆరెల్లి బాబు రాజ్‌దేవి అనిల్ మంతెన రాజు మంతెన సురేష్ బత్తుల శ్రీనివాస్ కుసునపల్లి మల్లయ్య మంతెన నాగరాజు రెడ్డి మల్ల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 5 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట గ్రామానికి చెందిన ఎర్రగోకుల పర్జన్య కు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరు చేసిన 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి పత్రాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



శనివారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి అందించిఆదుకున్నందుకు విప్ అడ్లూరికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అవినీతికి పాల్పడ్డవారిని ఉపేక్షించేది లేదు

**చురకలు విలేకరి, బుగ్గారం, ఏప్రిల్ 5 :** జగిత్యాల జిల్లాలోని బుగ్గారం గ్రామ పంచాయితీలో జరిగిన అవినీతినీ కాంగ్రెస్ పార్టీ సహించదని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ స్పష్టం చేశారు. ఈ సందర్బంగా సుభాష్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బుగ్గారం సర్పంచ్ అవినీతికి పాల్పపడ్డారని జిల్లా కలెక్టర్, లోకాయుక్త, విజిలెన్స్ అధికారులకు



పిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు విచారణ చేసీ ఉన్నతధికారులకు నివేదిక అందజేసినప్పటికి సర్పంచ్ కు స్థానిక అధికారులు సహకరిస్తూ చర్యలు తీసుకోవడం లేదని పలు మార్లు టీ జే ఎస్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి పిర్యాదులు చేసిన మాట వాస్తవమేనని తెలిపారు. ఈ విషయంపై అధికారులు లోతుగా విచారణ జరపడమే కాకుండా అవినీతి జరిగిందని, రుజువైన అధికారుల నివేదికలను పరిశీలించి అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎంతటి వారైనా క్షమించేదిలేదని సుభాష్ ఉన్నతధికారులను విజ్ఞప్తి చేశారు. అవినీతి జరిగితే కాంగ్రెస్ ఎవరిని ఉపేక్షించదని,ఉన్నత అధికారులు చూస్తూ ఊరుకోరని చెబుతూ ఇందులో రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లను బాధ్యత వహించాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి మాట్లాడడాన్ని ఖండిస్తున్నామని సుభాష్ తెలిపారు. ప్రభుత్వ విప్, మాజీ మంత్రి లపై గంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని దోషులకు శిక్ష పడేలా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని సుభాష్ అన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మిలియన్ మార్చ్

**-సెక్యులర్ వాదుల ముసుగులో మైనారిటీలకు అన్యాయం చేస్తున్న చంద్రబాబు, నితీష్ కుమార్, - మైనార్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 5 :** ఇటీవల కేంద్రం లోక్ సభ, రాజ్య సభ లో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈ బిల్లు వల్ల ముస్లిం జాతికి అన్యాయం జరుగుతుందని సవరణ పేరుతో ముస్లింల వక్ఫ్ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చూస్తుందని పేర్కొంటూ నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ పలువురు మైనారిటీ నేతలతో కలిసి డిసిసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మహమ్మద్ తాజుద్దీన్ మాట్లాడుతూ... ఈ దేశంలో రైల్వే, రక్షణ శాఖ వక్ఫ్ కు 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. 1995 చట్టం ప్రకారం దేవుని (అల్లా) పేరుమీద ఈ భూములు అల్లా కు ఇవ్వడం జరిగింది. ఈ భూములను ప్రైవేటుపరం చేయడానికి ముస్లింలకు అన్యాయం చేసి, మరొక వర్గం వారిని సంతృప్తి పరచడానికి బిజెపి కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ మెజారిటీతో ఉభయ సభలలో బిల్లును ఆమోదింప చేసింది. సెక్యులర్ పార్టీలు అని చెప్పుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, చిరాక్ పాశ్వాన్, దేవగౌడ ముస్లింల ఓట్లను దండుకొని నేడు మతతత్వ పార్టీతో చేతులు కలిపి బిల్లుకు మద్దతు ఇవ్వడం దారుణం, వీరికి రాబోయే ఎన్నికల్లో ముస్లింలు బుద్ధి చెప్పడం ఖాయంవక్ఫ్ ఆస్తుల ప్రయోజనాలు పేద ముస్లింలకు చెందాలని ప్రచారం చేసుకుంటూ ముస్లింలకు అతి పెద్ద ద్రోహం చేస్తున్నారు బిజెపి నేతలు. దేవాదాయ శాఖ, క్రైస్తవ మిషన్, సిక్కుల కమిషన్ బోర్డు లలో ఆయా మతాలకు చెందిన వారిని మాత్రమే సభ్యులుగా చేర్చి వక్ఫ్ కమిటీలో మాత్రం ముస్లిం యేతరులతో కమిటీ ఏర్పాటు చేయడం వెనుక బిజెపి ప్రభుత్వం మైనారిటీ వర్గాన్ని టార్గెట్ చేయడం దారుణం. ముస్లిం యేతరులు వక్ఫ్ కు చేసే ఫండింగును ప్రభుత్వం స్వీకరించవద్దు. అంద భక్తులను సంతృప్తి పరచడానికి బిజెపి చేస్తున్న ఈ ప్రయత్నాలను సెక్యులర్ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ చాలామంది సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగిందివక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పేరుతో బిజెపి కేంద్ర ప్రభుత్వం మైనారిటీలకు చేస్తున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈనెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై మిలియన్ మార్చ్ నిర్వహించనున్నాము ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గరి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరుకానున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు పదివేలకు పైగా ముస్లిం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ మిలియన్ మార్చ్ లో పాల్గొంటారు. దేశవ్యాప్తంగా ఎంతో మంది మేధావులు, విశ్లేషకులు దీనిని వ్యతిరేకిస్తున్నారు. బిజెపి పాలనలో దేశవ్యాప్తంగా 25% వక్ఫ్ భూములు ఇతరుల కబ్జాలో ఉన్నాయి, ఆక్రమణకు గురైన వక్ఫ్ ఆస్తులపై విచారణ చేపట్టి ఆస్తులను తిరిగి అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలి. ఈ జాబితాలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో దాదాపు 30 ఎకరాల వక్ఫ్ భూమిని స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆక్రమించినారు, ప్రస్తుతం దీనిపై కోర్టులో విచారణ కొనసాగుతుంది, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై విచారణ జరిపించి ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి తప్ప ఈ విధంగా బిల్లులు ప్రవేశపెట్టి ముస్లింలకు అన్యాయం చేయవద్దని డిమాండ్ చేస్తున్నాం. వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా అంచలంచెలుగా నిరంతర ప్రక్రియగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నిహాల్ అహ్మద్, లయిక్ ఖాద్రి, అబ్దుల్ రెహమాన్ కలిముద్దీన్ మహమ్మద్ అమీర్ మహమ్మద్ చాంద్ మహమ్మద్ పాషా హనీఫ్ షబానా బేగం బషీర్ అజ్మత్ సిరాజ్ అక్బర్ ఖురేషి జాఫర్ ఇర్ఫాన్ ఎం ఎం రెహమాన్ ఫిరోజ్ అబ్దుల్ భారీ మున్ను ఆరిఫ్ షాకీర్ సలీం జమీల్ సయ్యద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు చేయూతనివ్వడమే నిజమైన సామాజిక సేవ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** నిరాశ్రయులకు చేతను ఇవ్వడమే నిజమైన సామాజిక సేవ అని పలువురు వ్యాఖ్యానించారు.. భౌతికంగా మన నుండి దూరమైన వారి పేరుపై చేసే సామాజిక సేవా కార్యక్రమాలే.. మనం వారికర్పించే నిజమైన నివాళు లని పలువురు పేర్కొన్నారు. ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి, ప్రజానాట్యమండలి బాధ్యులు, ఇప్టా జాతీయ సమితి నాయకులు కే.స్వామి సతీమణి కే.శే. అరుణ 6వ వర్ధంతిని పురస్కరించుకొని జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శనివారం స్థానిక బస్ స్టాండ్ సమీపంలో నగరపాలకసంస్థ మెప్మా నిర్వహిస్తున్న ప్రగతి నిరాశ్రయుల ఆశ్రమ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి స్వామి, వారి కుటుంబ సభ్యులు బియ్యం, నిత్యవసర సరుకుల కోసం ఏఐటీయూసీ నాయకులు ఆరెల్లి పోషం వెయ్యి రూపాయల నగదును అందజేశారు. పిల్లలకు బిస్కెట్లు పంచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సహచరిని కోల్పోయిన పుట్టెడు దుఃఖంలోనూ ఆమె వర్ధంతిని పురస్కరించుకొని అనాథలు, వృద్ధుల ఆశ్రమాలలో ప్రతియేటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్వామి అభినందనీయుడన్నారు. ఇదే స్ఫూర్తితో తమ పుట్టిన రోజు, పెళ్లి రోజు, ఆత్మీయుల వర్ధంతిని పురస్కరించుకొని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్వామి సహధర్మచారిణిగా అరుణ పరోక్షంగా పార్టీకి అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. స్వామి మాట్లాడుతూ తన భాగస్వామిని



కోల్పోవడం పూడ్చలేని లోటయినా తన కుటుంబ సభ్యులు చూపుతున్న ఆదరణతోనే తాను మామూలు మనిషిని కాగలిగానన్నారు. అరుణ ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కే.స్వామి కుటుంబ సభ్యులు ప్రదీప్, కోమలత, సామవేదమణి, వరుణామృత, జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వాహకులు, సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, ఏఐటీయూసీ నాయకులు మాదన మహేష్, గండి ప్రసాద్, గౌడిసెల నరేష్, ప్రజానాట్యమండలి నాయకులు కన్నం లక్ష్మీనారాయణ, ప్రముఖ కళాకారులు మేజిక్ రాజా, పి. చంద్రపాల్, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాములోరి పాల పోరక



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** కమాన్ పూర్ మండలం లోని గుండారం గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా శనివారం పాల కొరక వేశారు. ముందుగా గ్రామంలోని పొలిమేర నుండి పాలపోరక తీసుకు వచ్చి గ్రామంలోని పురవీధుల్లో భాజా భజంత్రీలతో తిరుగుతూ గ్రామంలోని దేవాలయాలైన పోచమ్మ గుడి, బొడ్రా యి, ఆంజనేయస్వామి ఆలయం లలో ఈ పాలకొరక వేశారు, రాములోరి పెళ్లి కొరకు ప్రత్యేక ఏర్పాట్లను పెళ్లిపందిరి మరియు అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున గుండారం గ్రామ భక్తులు పాల్గొన్నారు. మహిళలు మంగళహారతి లో పాల కొరకతో ఆహ్వానం పలికి దేవాలయాల వద్ద బెంకాయలు సమర్పించారు. వేడుకల్లో మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 05 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన లయన్ మెంబర్ పోలోజి శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం పక్షవాతానికి గురై నడవలేని పరిస్థితిలో ఉన్నందున లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట వారు అతనికి 20వేల రూపాయల నగదు మరియు 6000 రూపాయల విలువ గల ఒక వీల్ చైర్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోటా సతీష్ కుమార్ చేతుల మీదుగా సహాయంగా శనివారం అంద. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోట సతీష్ కుమార్, సెక్రటరీ నాయిని భాస్కర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ పయ్యావుల రామచంద్రం, లయన్స్ క్లబ్ బాధ్యులు నందికిషన్, సద్ది లక్ష్మారెడ్డి, వంగల రవీందర్, కొలనూరి శంకర్, రావుల ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్ మిలిటరి జవాన్ పంతంగి రవికి సన్మానం




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 05 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణ పురం సేవాసంస్థ తరపున నారాయణపురం గ్రామానికి చెందిన రిటైర్ మిలిటరి జవాన్ పంతంగి రవిని శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సలహాదారు నిమ్మ నారాయణ రెడ్డి,సంస్థ చైర్మన్ మోతె దేవిరెడ్డి సభ్యులు వంగల దేవిరెడ్డి ,లద్దునూరి తిరుపతి తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా బుక్కులు పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ పాటి పై గల హనుమాన్ దేవాలయంలో గుండారం గ్రామానికి చెందిన గుర్రాల చంద్రమౌళి హనుమాన్ చాలీసా బుక్కులను హనుమాన్ భక్తులకు అందజేశారు. హనుమాన్ దీక్ష తీసుకున్న భక్తులకు చదివేందుకు హనుమాన్ దీక్ష వారందరికీ ఈ బుక్కులను అందజేయడం జరిగింది. 54 మంది హనుమాన్ భక్తులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్, రాచకొండ చంద్రమౌళి, రాచకొండ ఓదెలు, కందుల చంద్రయ్య, పిడుగు సందీప్, పిడుగు సామి, పిడుగు శంకరయ్య, గరిగంటి మధు, ఏంటి మల్లికార్జున్, ఆకుల నరేష్, రాచకొండ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# మరింత నాణ్యమైన సేవలు అందించడానికి ఎల్‌సి యాప్

**-ఎన్ పి డి సి ఎల్ పెద్దపల్లి జిల్లా ఎస్ ఇ మాధవరావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** విద్యుత్ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఆన్ లైన్ ఎల్సీ(లైన్ క్లియర్)యాప్‌ను ప్రవేశపెడుతున్నామని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కే మాధవరావు శనివారం తెలిపారు . ఎల్సీలు తీసుకొని పనిచేసే సమయంలో చాల మానవ తప్పిదాలు జరుగుతున్నాయని,ఒక ఫీడర్ బదులు మరో ఫీడర్ ఎంచుకోవడం,పంపిణీ వ్యవస్థను సరిగ్గా గుర్తుచేసుకోకపోవడం, సమాచార లోపం,తదితర కారణాల వలన విద్యుత్ ప్రమాదాలు ఉద్యోగులకు జరుగుతున్నాయన్నారు.వీటన్నింటిని నివారించడానికి ఆన్ లైన్ ఎల్సీ( లైన్ క్లియర్) యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.ఈ యాప్ ద్వారా మానవ తప్పిదాలను పూర్తిగా నివారించవచ్చని స్పష్టం చేశారు. అనవసరమైన ఎల్సీలు తగ్గించవచ్చని చెప్పారు.ఎల్సీల సమయాలను గణనీయంగా తగ్గించవచ్చని,ఎల్సీలు తీసుకున్న సమాచారం పై అధికారులకు వెనువెంటనే తెలుస్తుందని వివరించారు . సంబంధిత ఏ.ఈ గారి అనుమతి లేకుండా తీసుకునే ఎల్సీలను నివారించవచ్చన్నారు.

**ఎల్సీ యాప్ అమలు చేయు విధానం :**

మొదట ఎల్సీ తీసుకోవాలనుకున్న లైన్ మెన్ ఎల్సీ( లైన్ క్లియర్ ) యాప్ ఓపెన్ చేసి అందులో సంబంధిత ఫీడర్ లో ఎల్సీ కావాలని సంబంధిత ఏ.ఈ గారికి విన్నవించుకుంటాడు.ఏ.ఈ లైన్ మెన్ విన్నపాన్ని పరిశీలించి ఆ ఫీడర్ లో ఎల్సీ ఇవ్వచ్చా లేదా అని, అత్యవసర అవసరాలు ఏమైనా ఉన్నాయా లేదా అని మరే ఇతర షెడ్యూల్ చేయబడిన పనులు ఉన్నాయా లేదా అని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాడు.ఏ.ఈ గారి నిర్ణయం ఎల్సీ ఇవ్వచ్చు లేదా నిరాకరించవచ్చు . అలా ఏ.ఈ ఎల్సీకి అనుమతి ఇవ్వగానే సంబంధిత లైన్ మెన్ కి వెళ్తుంది . అలాగే సబ్ స్టేషన్ ఆపరేటర్ కు ఏ ఫీడర్ ఇవ్వాలో యాప్ ద్వారా వెళ్తుంది . అలా సబ్ స్టేషన్ ఆపరేటర్ కు ఎల్సీ ఇవ్వాల్సిన సమయంలో ఏమరపాటుగా చేసే పొరపాట్లను నివారించుటకై తగు సూచనలు,జాగ్రత్తలు యాప్ తెలియ పరుస్తుంది.అనగా హెల్మెట్ పెట్టు కోవాలని,హ్యాండ్ గ్లౌజ్ వేసుకోవాలని, ఎర్త్ రాడ్ వెయ్యాలని,ఎబిస్విచ్ ఓపెన్ చేసారా లేదా అని యాప్ గుర్తు చేస్తుంది.వీటన్నింటిని సబ్ స్టేషన్ ఆపరేటర్ చేసి ఫోటో తీసి యాప్ లో అప్ లోడ్ చేస్తే ఆ ఫోటో ను యాప్ ద్వారా లైన్ మెన్ చూసుకొని ఆ ఫొటోలో కన్పిస్తున్న ఫీడర్,ఎబిస్విచ్ ఓపెన్ చేసారా లేదా అని ధ్రువీకరించుకొని పనికి ఉపక్రమిస్తాడు . పనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు యాప్ లో సూచించబడుతాయి . ఎక్కడైనా డబుల్ ఫీడింగ్ ఉందా, ఈ ఫీడర్ కు వేరే ఫీడర్ తో అనుసంధానం ఉందా లేదా మరే ఇతర ఫీడర్ తో క్లియరెన్స్ తక్కువగా ఉందా అని యాప్ సూచనలు , జాగ్రత్తలు హెచ్చరిక చేసి గుర్తు చేస్తుంది.లైన్‌మెన్ ఎంత మంది సిబ్బంది చేత పని చేయిస్తున్నాడో వారి పేర్లు యాప్ లో పొందుపరచాలి అలాగే హెల్మెట్ పెట్టుకోవాలని,హ్యాండ్ గ్లౌజ్ వేసుకోవాలని,ఎర్త్ రాడ్ వెయ్యాలని యాప్ అప్రమత్తం చేస్తుంది. లైన్ మెన్ పని పూర్తి కాగానే ఆ పనికి సంబంధించిన ఫోటో,సిబ్బంది వచ్చారా లేదా అని యాప్ లో పొందుపరచిఎల్సీని రిటర్న్ చేస్తారు.ఇలాసబ్ స్టేషన్ ఆపరేటర్ కు యాప్ ద్వారా ఆదేశాలు ఎల్సీ ని రిటర్న్ చేయాలనీ వెళ్తాయి . అప్పుడు సబ్ స్టేషన్ ఆపరేటర్ ఎల్సీ రిటర్న్ చేసే క్రమంలో ఎర్త్ రాడ్ తీసారా , ఎబి స్విచ్ ఓపెన్ చేసారా లేదా యాప్ అడుగుతుంది.ఇలా ఎల్సీ పూర్తి అవుతుంది.రిటర్న్ చేసిన ఎల్సీ సమాచారం ఏ.ఈ గారికి వెళుతుంది.విద్యుత్ వినియోగదారులకు మరింత ఉత్తమ సేవలు అందించడంలో భాగంగా భద్రత ప్రమాణాలను పెంచడానికి ఈ ఎల్సీ యాప్ రూపొందించామని చెప్పారు. అలాగే ఎల్సీ( లైన్ క్లియర్ ) యాప్ ద్వారా విద్యుత్ అంతరాయాల సమయాలు , మానవ తప్పిదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.

# రామగిరి మండలంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో భారత స్వతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి నీ ఘనంగా నిర్వహించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య పూజ్య జగ్జీవన్ రామ్ ఆశయాలు కొనసాగాలి, భావి భారతావనికి ఆయన చేసిన సేవలే స్ఫూర్తిదాయకం అని లావణ్య అన్నారు. దళిత నాయకునిగా కేంద్రంలో ఉన్నత పదవులు నిర్వీరామంగా అలంకరించిన మహోన్నత వ్యక్తిత్వం బాబు జగ్జీవన్ రామ్ కే సాధ్యం- అని లావణ్య అన్నారు.118 వ లిపూజ్య బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ము స్త్యాల లోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి నీ ఘనంగా నిర్వహించిన లావణ్య మాట్లాడుతూ భారత ఉప ప్రధానిగా పూజ్య బాబు జగ్జీవన్ రామ్ గారు ఆదర్శవంతమైన సంస్కరణలు తీసుకువచ్చారని అంటరాని తనానికి సమానత్వం కల్పించడం కోసం అహర్నిశలు పనిచేశారని, భారతదేశ పార్లమెంటుకు అత్యధిక సార్లు నిర్విరామంగా విజయం సాధించిన తొలి అభ్యర్థిగా మహనీయులు జగ్జీవన్ రామ్ చరిత్ర లో నిలిచిపోతారని ఆయన చేసిన నాటి సంస్కరణలే నేటి భావి భారత తరానికి ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని లావణ్య అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**-ఈ నెల 27 న వరంగల్లో కేసీఆర్ సభకు బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, ఏప్రిల్ 5 :** కాంగ్రెస్ ప్రభుత్వ వైపల్యాలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుక వెల్లాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్ అన్నారు.కమాన్‌పూర్ మండలంలోని సిద్దిపల్లె గ్రామంలో శనివారం బీఆర్ ఎస్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 27 న వరంగల్లో జరిగే బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభకు కమాన్ పూర్ మండలంలో నుండి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారం లోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.రుణమాఫీ అసంపూర్తిగా మిగిలి పోయిందని, రేషన్ కార్డుల జారిలో జాప్యం జరుగుతోందని, రైతు పెట్టుబడి సాయంలో కూడా జాప్యం చేస్తుందని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన నేటికీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, మాజీ సర్పంచ్ కొండా వెంకటేష్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ లు జాబు సతీష్ , పోలు దాసరి సాయి కుమార్, నాయకులు నీలం శ్రీనివాస్, రాచకొండ రవి, రెడ్డి రాయనర్సు, దండే కిషన్, జాబు శ్రీనివాస్, బైరి అంజయ్య గౌడ్, దీకొండ కొమురయ్య, కొయ్యడ రవి, రాంపల్లి రవి, చినరాయుడు,తోట రాజ్ కుమార్, సాన సురేష్ కురుమ,తాటికొండ హరీష్, పెండ్లి నారాయణ, పల్లె నారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క నిరుపేదకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం



**చురకలు ప్రతి నిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** ప్రతి ఒక్క నిరుపేదకు సన్న బియ్యం తినిపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రామగిరి మండలం రానాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాలసాని కుమార్ గౌడ్ అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం రానాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు రాజకీయ నాయకులు మాజీ సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు గ్రామ పెద్ద మనుషులు మహిళలు అధిక సంఖ్యలో సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో: బాలసాని కుమార్ గౌడ్ మదన్ మారయ్య బనుక సది ఎరుకల్ సాగర్ శ్రీధర్ బూడిది దుర్గయ్య చంటి సతీష్ నాగేష్ కమలాకర్ పెళ్లి లక్ష్మణ్ మని కోల శ్రీనివాస్ గౌడ్ నాగుల వంశీ ఉప సర్పంచ్ కాకాశి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షుని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** రామగిరి మండలం బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్ ప్రమాదవశాత్తు గాయపడటంతో శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనను శనివారం పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తే చంద్రమౌళి దాసరి శివ అనవేన రాయమల్లు అంకతి రాజేందర్ నేదురు సురేష్ ఊదరి రవీందర్ ఇల్లందుల సంజీవ్ అంకతి కుమార్ బర్పటి కొమరయ్య బొంతల రవి తాళ్లపల్లి రాజు గౌడ్ పాల్గొన్నారు.

## బాబు జై జై వెంకట్రావు ఆశయాలను కొనసాగించాలి

**-అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని తహసిల్దార్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ రవీందర్ పటేల్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అతని సేవలను, అతని ఆశయాలను మనం కొనసాగించినప్పుడే వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని అప్పుడే అతనికి అసలైన నివాళులు అర్పించినట్టని తహసిల్దార్ రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహీశీల్దార్ సతీష్ రావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా

**-అంబేద్కర్ ఆలోచనలను అమలు చేసిన మహోన్నతుడు జగ్జీవన్ రామ్**

**-వడ్డేపల్లి రామచందర్ నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** దళిత బహుజన వర్గాలకు రాజ్యాధికారం రావాలన్నదే జగ్జీవన్ రామ్, అంబేద్కర్ ఆశయమని దానిని అమలు చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం జగ్జీవన్ రామ్ అంబేద్కర్ సంకల్పాన్ని సంవిధానాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు, భారత మాజీ ప్రధాని దివంగత జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం గోదావరిఖని పట్టణం లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కోఆర్డినేషన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ లు ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కలిసి పూలమాల వేశారు ఘన నివాళులర్పించారు , కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు, దళిత బహుజన వర్గాలకు రాజ్యాధికారం రావాలన్నదే బాబా సాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ కలలు కన్నారని వారి ఆశయాలను కొనసాగించేందుకు బాబు జగ్జీవన్ రావ్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంవిధాన సంకల్పం కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనునిత్యం దళిత బహుజన వర్గాల కోసం అనగారిన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అధికారం కోసం కాకుండా అనార్తుల అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి తపిస్తున్నారని అన్నారు,25 సంవత్సరాల కాలంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుతం తాను ఎమ్మెల్యేగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామని అందుకు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ మాట్లాడారు, భారత రాజ్యాంగాన్ని రాసింది బాబాసాహెబ్ అంబేద్కర్ అయితే దాని అమలు కోసం నిరంతరం శ్రమించిన మహోన్నతుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు, బాబు జగ్జీవన్ రామ్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అనగారిన వర్గాల ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, దళితులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటాననిఈ సందర్భంగా వెల్లడించారు .ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి,కందుల సంధ్యారాణి,గోదావరి ఖని ఏసిపి మడత రమేష్, సీఐ ఇంద్రసేనారెడ్డి, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి బొంతల రాజేష్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీవన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు పులిమోహన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శులు మంతెన లింగయ్య, ఇరుగురాల కిష్టయ్య,, జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాల అంకుష్, గద్దల శశిభూషణ్,, దుబాసి బొందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారం శ్రీనివాస్, అడ్డాల రామస్వామి, గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్, తాళ్లపల్లి యుగంధర్, బి ఆర్ ఎస్ నాయకులు నీరటి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ఓసీ1 గనిలో వేసవి తాపం ఏర్పాట్లు వెంటనే చేపట్టాలి

**-ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతియాదవ్ డిమాండ్**

**-రెండు రోజులుగా మజ్జిగ ప్యాకెట్లు బంద్**

**-లంచ్ టైం వరకు మజ్జిగ ప్యాకెట్ పంపిణి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** గత రెండు రోజులు నుండి మజ్జిగ ప్యాకెట్లను నిలిపివేసిన పంపిణీని వెంటనే చేపట్టాలని ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, పిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామి, ఉద్యోగులతో కలిసి ఉదయం షిఫ్టు మొదలు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆర్జి3 ఓసి1 గని సైట్ కార్యాలయంలో సమ సమాజ నిర్మాణానికి అవిశ్రాంతంగా పోరాటం చేసిన, దళిత సామాజిక తొలి భారత దేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు బాబూ జగ్జీవన్ రాం గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి సేవలు గుర్తు చేస్తూ ఘనమైన నివాళి అర్పించారు. కార్యక్రమం తదుపరి మాట్లాడుతూ వేసవి తాపంతో ఇబ్బందులు పడుతున్న క్యాంటీన్ రెస్టు హాల్, ఇతర రూములలో కూలర్లు పెట్టించి నడిపించాలని, బ్లాస్టింగ్ సెక్షన్ ఉద్యోగులతో పాటు, ఎక్కువ సమయం ఎండలో పనిచేస్తున్న కార్మికులందరికీ గొడుగులు సరఫరా చేయాలని, అన్ని జాగలలో తుంగ గడ్డి కప్పిన టెంపరరీ షెల్టర్లు ఏర్పాటు చేసి రంజన్లు కూడా పెట్టించాలని ఐఎన్టియుసి యూనియన్ పరంగా డిమాండ్ చేశారు. కాగా లంచ్ టైం వరకు యాజమాన్యం మొన్నటి వరకు సరాఫరా చేసిన విఎన్ఆర్ కంపెనీ మజ్జిగ ప్యాకెట్లు బదులుగా నాగార్జున కంపెనీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వెంటనే స్పందించిన యాజమాన్యానికి, జనరల్ మేనేజర్ సుధాకర్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె రాజశేఖర్, గని మేనేజర్ డి రమేష్ గార్లకి ఉద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ మిగతా చర్యలు చేపట్టాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో రవికుమార్, సంజీవ్, మదార్, సతీష్ కుమార్, పులి రాజు, ఆనంద్, శంకర్, రాజన్న, సమ్మయ్య, చుంచు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,ఏప్రిల్ 5 :** మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో కుల రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు, బలహీన వర్గాల నేత మాజీ ఉప ప్రధాని సమతావాది డాక్టర్ పూజ్య బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి పురస్కరించుకొని ఈరోజు జగ్జీవన్ రామ్ చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, డి ఈ నాగేశ్వరరావు, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, హరితాహారం ఇంచార్జ్ విజయ్, వార్డ్ ఆఫీసర్స్ నిఖిల్, రచన, రమ్య, సిస్టమ్ మేనేజర్ శ్రీకాంత్, ఎన్విరాల్మెంట్ ఇంజనీర్ విష్ణు ఇంచార్జి సానిటరీ జవాన్ లు ముజీబ్, నిజాం, మున్సిపల్ సిబ్బంది నవీన్,రాజశేఖర్,జల పాల్గొన్నారు.

# మురుమూరులో కుక్కల స్వైర విహారం

**-పలువురికి కాటు వేసిన గ్రామస్తులు**





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు దళిత వాడలో గత రెండు రోజులుగా పిచ్చి కుక్కలు వాడల్లో సంచరించి జీడీకంటి నరసయ్య కుమారుడు మూడు సంవత్సరాల బాబు, పూల్లూరు మల్లయ్య అనే 60 సంవత్సరాలు గల వ్యక్తులపై పిచ్చి కుక్కలు దాడి చేసి తీవ్ర గాయాలకు గురి చేయడం జరిగింది. వీరిని వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని గత రెండు రోజులుగా వాడల్లోని ప్రజలు భయాందోళనకు గురై ఎవరు కూడా ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండటం జరుగుతుందని తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రామంలోని పిచ్చికుక్కల నుండి విముక్తి కలిగించాలని స్థానిక దళితవాడలోని ప్రజలు వారి ఆవేదనను వ్యక్తం చేశారు.

# బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (05) :** బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి సందర్భంగా మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ, ప్రభుత్వం కార్యలయాలలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఇబ్రహీంపట్నం మండల కేంద్ర లో పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని చంద్వా గ్రామంలో జన్మించారు భారతదేశ నాలుగవ ఉప ప్రధానిగా పని చేశారు అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెషనల్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించి కీలకపాత్ర పోషించారు దేశ హరిత విప్లవం విజయవంతంలో కీలకపాత్ర పోషించారు భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయ సూత్రాల ప్రాముఖ్యతపై అధిక ప్రాధాన్యత ఇచ్చిన కొద్ది మందిలో బాబు జగ్జీవన్ రామ్ ఒకరని వారి సేవలను పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ ప్రసాద్, పలు శాఖ ల అదికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమికి ఆలయాలు ముస్తాబు

**-ఏర్పాటు పనులలో ఆలయకమిటీ సభ్యులు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్, వేములకుర్తో,మటీకోండాపుర్,వర్షకోండ, అమ్మకపెట్ తదితర గ్రామలలోని శ్రీ సితరాముల అలాయలు శ్రీరామనవమి ఉత్సవాలకు ముస్తాబు అవుతున్నాయి. ఈసందర్భంగా శనివారం ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ ప్రాంగణాల్లో చలువపందిర్లను ఏర్పాటు చేసి పూల అలంకరణ చేసి జరగబోయే ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. అన్నదాన కార్యక్రమాలు, కళ్యాణ ఉత్సవలు ఘణంగా జరగన్నున్నాయి.

# యువత జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 5 :** నేటి యువత జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం ధర్మపురి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొన్నారు. డా.బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,షెడ్యూల్డ్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ప్రముఖ భారతీయ కార్యకర్త మరియు రాజకీయ నాయకుడు జగ్జీవన్ రామ్, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసి దళిత ఐకాన్ హోదాకు ఎదిగారని,1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారనీ, కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా,ఆహార, వ్యవసాయం,రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు చిలుముల లావణ్య లక్ష్మణ్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సంగా నర్సింహులు, బొల్లారపు పోచయ్య,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు హరి అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 5 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి , న్యాయవాది ,ఉద్యోగ,కార్మికుల , పలు సంఘాల గౌరవ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ కార్యాలయంలో ఈ నెల 6న అదివారం నిర్వహిస్తున్నామని ఆ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం తెలిపారు.ఈ సందర్భంగా వయోధికుల రక్షణ,పోషణ చట్టం పై జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,సఖీ సేవల పై సఖి అడ్మిన్ లావణ్యలు, న్యాయ చట్టాలపై రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి,వయో వృద్ధుల చట్టం పై హరి ఆశోక్ కుమార్ అవగాహన కల్పిస్తారన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన హరి ఆశోక్ కుమార్ టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా, వివిధ ఉద్యోగ , యువజన , కార్మిక సంఘాలకు గౌరవ అధ్యక్షుడుగా,సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియేషన్స్ రాష్ట్ర కార్యదర్శి గా,జిల్లా అధ్యక్షులుగా సేవలు అందిస్తున్నారన్నారు. జన్మదిన వేడుకలు జరుగుతున్న హరి ఆశోక్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావా వసంత సురేష్,జగిత్యాల,కోరుట్ల ఎమ్మెల్యేలు ఎం.సంజయ్ కుమార్,కల్వకుంట్ల సంజయ్ లు,ప్రభుత్వ విప్ లు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లు, జగిత్యాల మాజీర్ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మన్ , మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు , ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, కో చైర్మన్,రెవెన్యూ ఉద్యోగుల ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్ , టి.జి.ఓ.జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవి బాబు ,పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,మైనారిటీ నేత ఎం.డి.యాకూబ్,మున్నూరు కాపు సంఘం యువజన జిల్లా అధ్యక్షుడు బండారి విజయ్,బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, మున్నూరు కాపు మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ ,తదితరులు హరి అశోక్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్...




**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్,05 :** కోరుట్ల పట్టణ సినారె కళాభవన్లో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నాయకులు కత్తి వెంకటస్వామి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పి సి సి కార్యదర్శి సత్యనారాయణ గౌడ్ అవేజ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులు కార్యకర్తలతో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు భారతీయులమైన మేము మా రాజ్యాంగాన్ని అత్యంత పవిత్ర మైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని మాకు సర్వభమత్వం సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్థుల్లోనూ అవకాశా ల్లోనూ సమానత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్ణ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదా లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగం కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతిని నెలకొల్పుతున్నాయి విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి ఇలాంటి తరుణం లో శాంతి అహింసను పూల సూత్రాలు గా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తి గా మనుషులంతా ఒక్కటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కు లు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడు కోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేస్తానని ప్రమాణం చేశారు అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంపై ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించగా అందరు వీక్షించి రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు ఈకార్యక్రమంలో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ నాయకులు కత్తి వెంకటస్వామి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి మల్లాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రాం

# జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 5 :** తెలంగాణ ఆల్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారత 4వ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రాం 118 జయంతి వేడుకలను నిర్వహించారు.శనివారం సంఘ జిల్లా కార్యాలయంలో బాబూ జగజ్జీవన్ రాం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 9మంది నిరుపేదలకు గొడుగులు,పాదరక్షలు హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అంద జేశారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 1991 లో భారత ప్రభుత్వం తపాల బిళ్ళ మీద బాబూ జగజ్జీవన్ రాం ఫోటో పెట్టి గౌరవించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, డిప్యూటీ తహాశీల్దార్ రాజేందర్ రావు,నాయకులు ఎం.డి.ఇక్బాల్, యాకూబ్ హుస్సేన్,సింగం గంగాధర్, పుప్పాల నర్సింగరావు, కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,సింగం పద్మ,జిల్లా,డివిజన్,మండల,గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని

# ప్రతి ఒక్కరూ గౌరవించాలి



### -మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 5 :** అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి అని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలంలో జోరుగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కమాన్ పూర్ మండలంలోని నాగారం రొంపికుంట గ్రామాలలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు కలిసి ఇంటింటా ప్రచారం చేస్తూ జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి సంబంధించిన ఈ దేశంలో బిజెపి అనుసరిస్తున్న తీరు దానికి టిఆర్ఎస్ నాయకులు వంత పాడుతున్న వ్యవస్థలను జనాలకు ర్యాలీ ద్వారా వివరించడం జరిగింది... ఈ దేశంలో పేద ప్రజల సంక్షేమానికి పాటుపడేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఉత్తర తెలంగాణలో శ్రీధర్ బాబు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి నాగారం గ్రామానికి సంబంధించిన యాదగిరి రాజయ్య సాగి శ్రీనివా మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.